# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

## సంక్రాంతి లక్ష్మి

- ఉపద్రష్ట కృష్ణప్రియ

మనవరాలు హరిత నిద్రపోతోంది.

ఏమీ తోచక వీధి వాకిట గోలాల్లో వేసిన గులాబీ మొక్కల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను ఏరుతున్న సావిత్రమ్మ చెవుల్లో ఓ అనౌన్స్‌మెంట్ పడింది.

'ఏమిటా?' అని ఒకింత శ్రద్ధగా బయటకొచ్చి మరీ వినసాగిందామె.

"కాలనీవాసులారా! ఊరికి దూరంగా ఏ అచ్చటా, ముచ్చటా లేకుండా గడుపుతున్నామని అనుకుంటున్నారా? బాధపడకండి. ఈ సంక్రాంతికి మన అసోసియేషన్ వారు చక్కని ముగ్గులపోటీని నిర్వహిస్తున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులే కాకుండా ప్రతి వీధిలోనూ చక్కగా ఉన్న ముగ్గుకో బహుమతి ఉంటుంది.



ప్రథమ బహుమతి గెలుచుకున్న మహిళే ఈయేటి సంక్రాంతి లక్ష్మి. ఈ పోటీలో పాల్గొనడానికి మీరు చేయవలసినదల్లా మీ మీ ఇళ్ళముందు 'భోగి పండుగ'రోజు సాయంత్రము చక్కని ముగ్గులతో మీ వాకిటని నింపడమే. ఎంట్రీ ఫీజు 'అయిదు రూపాయలు' మాత్రమే. సాయంత్రం ఆరున్నరా ఏని మిదిగంటల మధ్య జడ్జీలు మీ గుమ్మం దగ్గరకొచ్చి మరీ పరీక్షిస్తారు. ఈయేటి సంక్రాంతి లక్ష్మి మీరే...మీరే...కాలనీవాసులారా!'' అంటున్న ఎనౌన్స్‌మెంట్ మెల్లిమెల్లిగా దూరమవ్వసాగింది.

"అమ్మాయ్ హరితా! లేవవే తల్లీ'' గభాలున ఇంటిలోకొచ్చి హరితను లేపుతూ అంది సావిత్రమ్మ.


"అబ్బబ్బబ్బ. ఇప్పుడేగా పడుకున్నదీ. ఏం కొంపలంటుకుపోయేయని ఆ కేకలూ...'' విసుక్కుంది హరిత.

"మీకాలనీలో మంచి ముగ్గుల పోటీ పెట్టేరే. ఎంట్రీ ఫీజు ఐదురూపాయలే నట. ముందు ఫీజు కట్టెయ్యండి''



## మరో బాపుబొమ్మ!

రాధాగోపాళం సిన్మా తర్వాత చాలాకాలం పాటు తెలుగు చిత్రాలకు దూరంగా ఉన్న బాపు మరో చిత్రంతో జనం ముందుకి రాబోతున్నారు. ఆయన దర్శకత్వంలో వచ్చే చిత్రాలకుండే క్రేజీ అలాంటిది. తాను తయారుచేసుకున్న స్క్రిప్టుకి తగ్గట్టుగా ఛార్మి అయితే హీరోయిన్‌గా సూట్ అవుతుందని భావిస్తున్న బాపు ఆ మేరకు ఆమె కాల్షీట్లు కూడా తీసుకున్నట్టు వినికిడి. ఆయన చేతిలో ఛార్మి కొత్త అందాలు చిందించనుందన్నమాట.




"అదా...నాకు ముగ్గులేయడం అంత బాగా రాదే బామ్మా'' నిరాశగా అంది హరిత.

"నాకొచ్చు కదే. అందులో చెయ్యి తిరిగిన దానిని. ఎన్ని వేల ముగ్గులేసిందో ఈ చెయ్యి నీకేం తెలుసే?'' గొప్పగా అంది సావిత్రమ్మ.

"ఆ...అయితే నిజ్జంగా ప్రైజు వస్తుందంటావా?''

"ఇదిగో..ఇలాంటి అనుమానాలు చూస్తేనే నాకుమండుతుంది. లే ముందర. మీకసలు మట్టివాకిలేమన్నా ఉందో లేదో చూద్దాం అంది బామ్మ కోపంగా''

"మట్టివాకిలా? ఈమధ్యే మొత్తం గచ్చు చేయించారు. ఇదిగో ఈ మూల నించి ఆ మూలదాకా మనదే''

"ఎంత పొరపాటు చేశారే. మట్టి జాగాయే ఉంటే దాని మీద పేడ కళ్లాపి జల్లి తెల్లనిపిండి ముగ్గులేసి గొబ్బెమ్మలు పెట్టి గుమ్మడిపూలు..''

"గుమ్మడిపూలా? అవెక్కడ దొరుకుతాయి?''

"లేకపోతే బంతిపూలు పెట్టి పసుపుకుంకాలు జల్లితే ఎంత శోభగా ఉంటుందే. సర్లే...ఇదంతా తవ్వించేద్దాం''

"అమ్మో...ఆయన ఒప్పుకోరే'' గాబరాగా అంది హరిత.

"బాగుందే. ఆయనకి చెప్పి చేస్తామా ఏంటి?''

"అంటే?''

"అబ్బాయి వచ్చేటప్పటికి పగలగొట్టించేద్దాం''

"అమ్మో''

"ఇలా అడ్డు పెట్టేదానివి నన్నెందుకే పండక్కి రమ్మనమని ఇంత గోల పెట్టడం?''

"అదికాదు బామ్మా. ఎలా తవ్వడం?'' కొంచెం తగ్గుతూ అంది హరిత.

"మేమ్ సాబ్ గూర్ఖా'' సైకిల్ ఆపి నమస్కరించాడు గూర్ఖా.

"అసలు ఏం చెయ్యాలో అర్థంకాక ఛస్తుంటే వీడూ ఇప్పుడే తగలడాలీ'' అని గొణుక్కుంటూ "సౌ రుపయాకి ఛేంజి ఉందా?'' అంది హరిత.

గూర్ఖా బుర్రగోక్కున్నాడు.

రేపునేమంటారు చెప్మా హిందీలో. వెధవది టైముకేదీ గుర్తుకురాదు. పోతే పోయింది. చేతుల్తో సౌంజ్ఞలు చేసి చెప్తే సరి అనుకుని "రేపు ఆవో'' అంది హరిత.

"హరీ. మాంచి ఆలోచన వచ్చిందే'' అంది సావిత్రమ్మ.

"అలాగా. గూర్ఖా తుంజావో.. నువ్వు చెప్పు మామ్మా'' అంది ఉత్సాహంగా హరిత.

"తుం ఉండు'' అంది సావిత్రమ్మ గూర్ఖాతో.

"క్యాజీ'' సంగతి అర్థంకాని గూర్ఖా అడిగాడు.

"నీ దగ్గర డబ్బులు లేవేమోనని ఇందాకటినుంచి మథనపడుతున్నాను. వాడిని ఈ గచ్చు తవ్వమను'' అంది సావిత్రమ్మ.

"మరీ అంత హిందీ రాదే బామ్మా'' నసిగింది హరిత.

"వెధవది. అన్ని వేలు పోసి మరీ చదివించాడు కదే మీ నాన్న. తవ్వమని చెప్పడం రాదూ. పోయి గునపం పట్రా'' అంది సావిత్రమ్మ గూర్ఖాని చేత్తో ఆగమని చెప్తూ.

గూర్ఖా వాళ్లకి తనతో ఏదో పని ఉందని అర్థమయ్యి-

"క్యాజీ మై ఠైరూం'' అన్నాడు.

'ఓహో.. ఠైర్ అంటే ఉండమనిలాగుందే. ఆ గూర్ఖా ఠైర్! ఠైర్'' అంటూం డగా హరిత గునపం తెచ్చింది.

ఆ గునపం తీసుకుని గచ్చుమీద కొడుతూ "ఇది ఊఁ...ఊఁ...చెయ్యి'' అంది.

గూర్ఖా "ఖోద్‌నా హై క్యా'' అన్నాడు అనుమానంగా గునపాన్ని చూస్తూ.

"ఆఁ'' అంది బామ్మ వాడికి తన బాధ అర్థమైనందుకు సంతోషిస్తూ.

గూర్ఖా ఆశ్చర్యపోతూ-

"ఇత్నా అచ్ఛా జగా..క్యోం మాజీ క్యాహుఁవా?" అన్నాడు.

"ఆఁ.మాకు తెలుసులే మంచి జాగా అని. ఖోద్...ఖోద్" అంది వాడు అంటున్న మాటలు గుర్తుకు తెచ్చుకుంటూ సావిత్రమ్మ.

గూర్ఖా "వందా...వందా లగేంగే" అన్నాడు.

వాడి బుర్రకి వాళ్లిద్దరికీ హిందీ బాగా అర్థం కావట్లేదని అర్థమైనట్లుంది. అందుకని వచ్చీరాని తెలుగూ హిందీ కలిపి మాట్లాడాడు.

"ఆఁ...చేతిలో డబ్బు చూసి మరీ అడుగుతున్నాడు బామ్మా. జావ్...జావ్" అంది హరిత.

"అమ్మాజీ జావూఁ" అన్నాడు గూర్ఖా సావిత్రమ్మతో.

"అమ్మో. వీడు తక్కువవాడు కాదు. నేను పొమ్మంటూంటే బామ్మని అడుగుతున్నాడు దొంగ వెధవ" తిట్టుకుంది హరిత.

"అదికాదే హరీ... నువ్వు కాస్సేపు అడ్డుచెప్పకు. వాడికి ఈనెల నువ్వు ఇవ్వాల్సిన జీతమూ, తవ్వినదానికీ కలిపి వంద ఇద్దాం. ముందు వాడిని తవ్వమను" అంది సావిత్రమ్మ.

"మై టీ....మై టీ" అంది హరిత ఎనిమిది వేళ్లు చూపించి.

"అస్సీ... ఛలో" అంటూ గునపం అందుకుని రెండుగంటల్లో వాకిలి మొత్తం దంచి పారేశాడు.

సిమెంట్ పెళ్లలు ఎత్తి వాకిలి చదును చేయడంలో సావిత్రమ్మా హరితా కూడా సాయం చేసేరు.

గూర్ఖా వంద తీసుకుని వెడుతూండగా దూరం నించి చప్పుడు వినిపించింది.

"అమ్మో! మా ఆయన వస్తున్నారే" గాబరాగా చూసింది హరిత.

"ఏమీ ఎరగనట్లు లోపలికెళ్లి పడుకో" అంది సావిత్రమ్మ గులాబీ మొక్కలు సవరిస్తూ.

స్కూటర్ గుమ్మంలో ఆపాడు.

'ఏమిటిదీ? కొంపతీసి మతిమరుపు ఎక్కువై వేరే వీధికి వచ్చేసేనా?' అయోమయంగా అనుకున్నాడు ప్రసాద్ ఏమిటో అయోమయంగా అనిపించి.

ఎదురిల్లు పరకాయించి చూసాడు... "ఎదురిల్లు రెడ్డిగారిదే... పక్కిల్లు వెంకట్రావు గారిదే...మరి...ఈ గచ్చు... హరితా...హరీ ఎవడే ఈ గచ్చు ఇలా పగులగొట్టిందీ..కొంపతీసి కాలువవాళ్ళా?" అంటూ కోపంగా అరిచాడు ప్రసాద్.

గభాలున వచ్చింది సావిత్రమ్మ "అహఁ" అంటూ.

"కుళాయివాళ్ళా?"

"అహహ" అంది బామ్మ మళ్లీ.

"మరి? టెలిఫోన్ వాళ్ళా?...వాళ్ల తవ్వకాలు అయ్యాకే కదా గచ్చు చేయించినది? హరీ...? ఎక్కడ చచ్చావే?"అసహనంగా అరిచాడు.

"పండుగ రోజుల్లో ఏమిటి నాయనా ఆ అశుభం మాటలు?" కళ్ళు నలుముకుంటూ వచ్చిన హరిత ఒక్కసారి ఆశ్చర్యపోతూ.

"అమ్మో...ఏమిటిది బామ్మా? ఏమైందసలు?" అంది కంగారుగా.

ఒక్కసారి మనవరాలి మాటలకి ఖంగుతిన్నట్లైనా, సద్దుకుని "మీ కాలనీలో ముగ్గుల పోటీ పెడుతున్నారుట. మట్టి వాకిలి మీద ముగ్గు వేస్తే శాస్త్రోక్తంగా వుంటుందనీ... గూర్ఖా వాడికి ఓ ఎనభై ఇచ్చి చేయించాం. రెండే రెండు గంటల్లో చక్కగా పగులగొట్టి పోయాడు" ముచ్చటపడిపోతూ అంది సావిత్రమ్మ.

"అమ్మో...అంటే గంటకి నలభై పడింది. నీకసలు డబ్బు ఖాతరు లేకుండా పోతోంది. చాలా కేర్‌లెస్‌గా తయారవుతున్నావు" పళ్ళు నూరుతూ అన్నాడు ప్రసాద్.

కళ్ళ నీరు నింపుకుంది హరిత.

"బాబూ అమ్మాయికీ సంగతీ తెలియదు. ఆ అనేదేదో నన్ను అను" అంది సావిత్రమ్మ ముఖం మాడ్చుకుంటూ.

"అబ్బె...అదికాదు బామ్మగారూ. సంగతి తెలియక కొంచెం గాభరా పడ్డాను. మీరేమీ బాధపడవద్దు" పళ్ల బిగువున అంటూ లోనికి నడిచాడు ప్రసాద్.

"హమ్మయ్య గండం గడిచింది" అనుకున్నారు బామ్మా, మనవరాలూ.

"నాయనా ప్రసాదూ... ఓ చిన్న పని..."

"ఏవిటి బామ్మగారూ. ఇంట్లో టైల్స్‌గానీ తీయించెయ్యాలా?" ఒళ్ళు ఉడికిపోతూంటే బయటికి కనపడనీయకుండా తెచ్చిపెట్టుకున్న నమ్రతతో అన్నాడు.

"అబ్బే...అలాంటి పని నేనెందుకు చెప్తాను నాయనా. పోటీకి టైం ఇంక రెండ్రోజులే కదా ఉందీ... కాస్త ఎక్కడైనా పేడ సంపాదిస్తావేమోననీ... అలికిన వాకిట ఒలికినా అందమే అంటారు పెద్దవాళ్లు. ఆ విషయం నీక్కూడా తెలిసే

## పెంపుడు జంతువు రైనో

ఇటీవల బ్రిటిష్ మ్యూజియం వారు విడుదల చేసిన అసాధారణ చిత్రాలలో 1960లో తీసిన ఫోటో ఒకటి. లివింగ్ రూమ్‌లో ఒక పిల్లాడు కుర్చీలో కూర్చుని పుస్తకం చదువుకుంటుండగా అతని పక్కనే రగ్గుతో పడుకుని కునుకు తీస్తున్న రైనో ఫోటో అది. ఇప్పుడు 53 ఏళ్లున్న ఆ పిల్లాడి పేరు మైక్ కేండీ. వరదల్లో కొట్టుకువచ్చిన బేబీ రైనోని కేండీ కుటుంబం రక్షించి సాకింది. దానికి రుపెక్ట్ అని పేరు పెట్టి వాళ్లు పెంచసాగారు. మనుష్యుల స్పర్శకి రైనో చాలా ఆనందపడేది. పగటివేళ కునుకు తీసినా సాయంత్రం సమయాలలో పిల్లలతో ఆడుకునేది. గుమ్మంలో వాచ్‌డాగ్‌లా కాపలా కాసేది. దాన్ని చూసి బయటివాళ్లు లోపలకి రావడానికి భయపడినా అది ఎవర్నీ ఏమీ చేసేదికాదు. వాళ్లింట్లో ఏడాదిపాటు ఉన్న రుపెక్ట్ చాలా ఏపుగా పెరిగింది. ఆ తరువాత దాన్ని మేనేజ్ చేయడం కష్టమై కేండీ కుటుంబం రైనోని జంతు ప్రదర్శనశాలలో వదిలి పెట్టేసారు.

## బ్రూస్లీ నైపుణ్యం

కరాటేకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చిన సూపర్‌స్టార్ బ్రూస్లీ ఎంత వేగంగా కాళ్లు, చేతులు కదిలించేవాడంటే అతనితో సినిమా తీసినప్పుడు ప్రేక్షకులకు కనిపించే విధంగా ఆ ఫిల్మ్‌ని చాలా నెమ్మదిగా తీయాల్సి వచ్చేదిట!

-విమలారామం



వుంటుంది'' అంది సావిత్రమ్మ.

మెల్లిగా హరిత దగ్గరకి వెళ్లి లోగొంతులో "హరీ... నా ముఖం మరీ పేడక ళ్ళేరుకునే వాడిలాగుందే'' అన్నాడు.

"అలాగ చిన్నబుచ్చుకోకండి. అందరూ తలో చెయ్యి వేస్తేనే కదా ఏప నైనా సఫలమయ్యేదీ'' అంది హరిత ప్రేమగా.

"మన ప్రక్క వీధిలో ఒక ఆవుని చూశానే హరీ'' అంది సావిత్రమ్మ.

"వాళ్ళు పేడ ఎవరికీ ఇవ్వరే. ఇదివరలో చాలాసార్లే అడిగాను'' నిరాశగా అంది హరిత.

"ఆఁ...ఇలాంటి పరిస్థితుల్లో అడుగుతారా ఏమిటి?'' అంది సావిత్రమ్మ.

"ఆ..అంటే...దొంగతనంగా...'' విస్తుపోతూ అన్నాడు ప్రసాద్.

"మానాయనే...ఇట్టే అల్లుకుపోతాడు బిడ్డ'' మురిపెంగా అంది సావిత్రమ్మ.

అదోలాగా ముఖం పెట్టిన ప్రసాద్‌ని అనునయిస్తూ "నేనూ వస్తాను. కాస్త చీకటి పడ్డాక వెడదాం. నేను గోడకి ఇవతల నిలబడతాను. మీరు గోడ దూకి పేడని ఈ పాలిథీన్ కవర్లో వేసి నాకు అందించి మళ్ళీ గోడెక్కి ఇటు దూకె య్యండి. గప్‌చుప్‌గా మనింటికొచ్చేద్దాం. ఎలా వుంది ఐడియా?'' అంటూ స్కీం వివరించింది హరిత.

"తప్పదంటావా?'' దీనంగా అన్నాడు.

"ప్లీజ్'' అంది హరిత.

ఒప్పుకోక తప్పలేదు ప్రసాదుకి.

* * *

ఒక దుడ్డుకర్ర పట్టుకుని రాత్రి పదయ్యాక బయల్దేరారు హరితా, ప్రసాదూ పక్కవీధికి.

గంటైనా అయివు అజా లేకపోవడంతో ఇటూ అటూ చెయ్యి వేసి నడు స్తున్న ప్రసాదు కనిపించాడు.

"ఏమైంది బాబూ'' అంది ఆదుర్దాగా. మూలుగుతూ ఏ సమాధానమూ చెప్పలేదు ప్రసాదు.

"అనుకున్నట్లుగా అంతా బాగానే అయ్యిందే బామ్మా. పేడ ఎత్తి సంచీ బాగానే అందించారు. తిరిగి గోడ ఎక్కేటప్పుడు వాళ్ల కుక్క అరుస్తూ పేంటు గట్టిగా పట్టేసిందట. ఆ గోలకి వాళ్ళు బయట లైటు వేశారు. వాళ్ళు బయటి కొచ్చి మమ్మల్ని గుర్తుపట్టేస్తే అసలే మంచివాళ్ళు కాదు పరువు పోతుందని కుక్కని కర్రతో కొట్టి గోడెక్కి గభాలున దూకేసేరు. కాళ్ళు చేతులు దోక్కుపో యాయి'' పేడ అందిస్తూ అంది హరిత.

"అబ్బో అబ్బో... పేడ చాలానే ఎత్తాడే అబ్బాయి. నాల్రోజులకి సరిపో తుంది. పోన్లే నాయనా లేచిన వేళ చాలా బాగుంది. ఏ ప్రాక్చరూ అవలేదు'' ఓదార్పుగా అంది సావిత్రమ్మ.

"ఎద్దు పుండు కాకికి నెప్పా అని ఊరికే అన్నారా?'' అనుకున్నాడు ప్రసాద్ మనసులో.

"దయచేసి పేడ దొంగతనం తప్పించి ఏ పనైనా ఫరవాలేదు చెప్పండి'' అన్నాడు.

"బజార్లో సౌభాగ్యలక్ష్మి ముగ్గుల క్యాలెండర్ దొరుకుతుంది. అక్కడే గేసు ముగ్గు రెండుకేజీలూ, అన్నిరకాల రంగులూ, కొంచెం చెమ్కీ తీసుకో నాయనా'' అంది.

దెబ్బలకి కొబ్బరినూనె రాసుకుంటూ పళ్ళు బిగువున అన్నాడు ప్రసాద్ "అలాగే'' అని.

మర్నాడు పన్నెండు గంటలకన్నా అన్నీ తెచ్చి పడేసేడు.

* * *

భోగిరోజు బొబ్బట్లూ, పులిహోరా చేసింది సావిత్రమ్మ.

దెబ్బలు తీపులు తీస్తున్నా బామ్మ చేసిన పిండివంటలు బాగానే ఎంజాయ్ చేసాడు ప్రసాదు.


సాయంత్రం అనుకున్నట్లుగానే చక్కని ముగ్గు వేసింది సావిత్రమ్మ. నడుం పడిపోయేట్టు రంగులు అద్దింది హరిత.

ఆరునించీ జడ్జీలు ఎప్పుడు వస్తారా? అని కాలుకాలిన పిల్లిలా తిరిగారు సావిత్రమ్మా, హరితా.

దగ్గరదగ్గర ఎనిమిది అవుతూండగా జడ్జీలు వచ్చి ఓ రెండు నిముషాలు ముగ్గు చూసి మార్కులేసుకుని పక్కింటికెళ్ళారు.

ఒళ్ళు నెప్పులు ఎక్కువై జ్వరం వచ్చినట్టై డాక్టర్‌కి చూపించుకుని వచ్చిన ప్రసాదు మందులు మింగుతూ బామ్మా మనవరాళ్ళ తర్జనభర్జనలు ఓరకంట చూడసాగాడు.

"అదేమిటే అందరిళ్ల దగ్గరా అంతంతసేపు ఉంటున్నారు? కొంపతీసి ముగ్గు ఫిక్సింగ్‌లేమన్నా జరిగేయంటావా?'' అనుమానంగా అంది సావిత్రమ్మ.



## క్రేజీ

ఉప్మా, పెసరట్టులాగా కొన్ని కాంబినేషన్లు ఎంతో క్రేజీని సృష్టిస్తుం టాయి. తిరుమల తిరుపతి వెంకటేశ, ఓ చినదాన, ఒట్టేసి చెపుతున్నా, ఏవం డోయ్ శ్రీవారు..వంటి వైరైటీ చిత్రాల్ని అందించిన సత్తిబాబుతో కలిసి శ్రీకాంత్ మళ్లీ ఓ సినిమాలో నటిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. తక్కువ బడ్జెట్‌తో మంచి హిట్ కొట్టే ఈ కాంబినేషన్ సమర్పణలో ఫిబ్రవ రిలో ఓ చిత్రం ప్రారంభం కానుంది. విశ్వక్ మూవీస్ బ్యానర్‌పై ఈ చిత్రం నిర్మాణం కానుంది.



'వామ్మో. ముసలిదానికి తెలియని విషయం లేదులాగుందే' అనుకున్నాడు ప్రసాదు.

"ముగ్గు ఫిక్సింగులా?" నోరు వెళ్లబెట్టింది హరిత.

"అదేనే. ముందుగానే వాళ్ళూ, వీళ్ళు ఓ మాట అనుకున్నారేమో"

"ఏమో. మా కాలనీ వాళ్ళు తక్కువ వాళ్ళు కాదు"

"నాయనా వెంకన్నా.." ఆదుర్దాగా రెండుచేతులూ జోడించి దేవుడి గది లోకి వెళ్లింది సావిత్రమ్మ. వెనకాలే వెళ్లింది హరిత.

"వెంకన్న స్వామీ. ఒక కొబ్బరికాయ లంచమిస్తారేమో. వీళ్లకి తగిన శాస్తి చెయ్యి. నేను రెండు కొబ్బరికాయలు కొడతా. ఈ ముసల్ది వచ్చేక హరిత అసలు నా మాట వినడం మానేసింది. బోలెడు డబ్బు దండగ పెట్టించింది" అక్కసుగా అనుకున్నాడు ప్రసాద్.

మకర సంక్రాంతి రోజు అన్యమనస్కంగానే గడిపేరు బామ్మా, మనవ రాలు.

"అయినా పొంగలీ పెరుగు వడలూ బాగానే చేసింది ముసల్ది" మెచ్చుకో కుండా ఉండలేకపోయాడు ప్రసాదు అవి తింటూ.

* * *

సాయంత్రం 'సంక్రాంతి లక్ష్మి' సభ మొదలైంది.

మైక్ టెస్ట్ మొదలుపెట్టగానే మంకీ క్యాప్ పెట్టుకుని స్వెట్టర్ వేసుకుని దుప్పటీ కప్పుకుని బామ్మా మనవరాళ్లని అనుసరించాడు ప్రసాదు వాళ్లిద్దరి బలవంతం మీద.

మొదట ఆటలూ, పాటల పోటీల్లో గెలుపొందిన పిల్లలకి బహుమతులు ఇచ్చేరు.

ఆపై ముగ్గుల పోటీలో గెలుపొందినవారిని పిలవడం మొదలుపెట్టేరు.

తమ పేరు ఎప్పటికీ రాకపోవడంతో సావిత్రమ్మ గాభరాగా "ఏడుకొండల వాడా వెంకటరమణా.." అని కళ్ళు మూసుకుని ఏదేదో మొక్కుకోసాగింది.

'డాక్టర్ మందులతో కలిపి ముగ్గుల పోటీకి పెట్టిన ఖర్చు మొత్తం రెండు వేలు. బహుమతీ లేదు, గాడిదగుడ్డూ లేదు. ఈ ముసలిదాన్ని ఇంటికెళ్ళేక సుబ్బరంగా దులిపెయ్యాలి.

ఆవిడ ముఖం చూస్తుంటే 'బహుమతి రాలేదని నేనేం చెప్తాతానో' అని హడలి ఛస్తున్నట్లుంది.

రెండు కొబ్బరికాయల మొక్కు బాగానే పనిచేసినట్లుంది. పాపం హరిత ఎంత ఆతృతగా అనౌన్స్‌మెంట్ వింటోందో!

ప్రైజు రాలేదని భాధపడుతుంటే ఏం చేస్తాం, రాగిలాంటి తక్కువ లోహా లతో కలిసిన బంగారానికే తప్పలేదు దెబ్బలు' మూలుగుతూనే ఓరకంట వాళ్లి ద్దర్నీ చూస్తూ అనుకున్నాడు ప్రసాదు.

"అబ్బ. కాస్త మెల్లిగా మూలుగుదురూ అవతల ఎవరి పేరు చెప్తున్నారో అర్థంకావడం లేదు" విసుక్కుంది హరిత.

"ఇక చివరగా ఎంతో శాస్త్రోక్తంగా పేడకళ్లాపి జల్లిన వచ్చునివాకిట్లో సంప్ర దాయాన్ని చక్కగా పాటిస్తూ భోగి కుండల ముగ్గు ఎంతో చక్కగా వేసి రంగు లద్దీ, గొబ్బెమ్మలు పెట్టి బంతిపూలతో అలంకరించి పసుపూ కుంకాల్ని జల్లి మన సంస్కృతిని కనువిందుగా తెలియజెప్పిన శ్రీమతి హరిత గారికి ఈ పోటీలో ప్రథమ బహుమతి వచ్చిందని చెప్పడానికి ఎంతో గర్వపడుతున్నాం. ఆవిడే ఈయేటి సంక్రాంతి లక్ష్మి. హరితగారూ! స్టేజీమీదికొచ్చి బహుమతి అందుకోండి. మీకివే మా అభినందనలు" అన్న అనౌన్స్‌మెంట్ వినగానే "హరీ! బామ్మగారూ! కంగ్రాట్స్" అన్నాడు ప్రసాద్ అన్నీ మరచి.

హరిత బామ్మకీ, ప్రసాదుకీ షేక్ హ్యాండిచ్చి అందరి కరతాళ ధ్వనుల మధ్య బహుమతి అందుకుంది.

ఏమిటా అని కవరు చింపి చూస్తే రెండు ప్లాస్టిక్ గొబ్బెమ్మలు.

"బహుమతి కాదు ముఖ్యం. గుర్తింపు" అంది సావిత్రమ్మ.

"మరే మరే.." అన్నారు హరిత, ప్రసాదు.

"అమ్మా హరీ! బహుమతి వస్తుందో రాదో అని హడిలి చచ్చాననంటే నమ్ము. నాయనా ప్రసాదూ..."

"ఏమిటి బామ్మగారూ!" నీరసంగా అడిగాడు ప్రసాదు.

"బహుమతి వస్తే వెంకన్నబాబుకి వెయ్యి నూట పదహార్లిస్తా..."

"ఇస్తూ....?"

"నీకు...నీకు గుండు కొట్టిస్తానని మొక్కుకున్నాను" మెల్లిగా అంది సావి త్రమ్మ.

"అన్యాయం... అక్రమం" ఆవేశంగా అరిచాడు.

"ప్లీజ్... ఒప్పుకోండీ" అంది హరిత.

"ఊఁ" అంటూ మూలిగాడు ప్రసాదు.

★

## బకాయిపడ్డ సినీ స్టార్సు

మన దేశంలో టాక్సులు కట్టే సామాన్యుల రక్షణకి పోలీసు శాఖ ఏమీచే యలేదుగానీ రాజకీయ నాయకులకి, సినిమా నటులకి, పారిశ్రామికవేత్త లకు కావాల్సినంత రక్షణ ఇస్తుంది. ఈ వివిఐపిల ప్రాణాలంత విలువైనవన్న మాట. పొలిటీషియన్ల ఖర్చుల్ని ఆయా పార్టీలు భరించాలనీ, సినీ స్టార్స్, బిజినెస్‌మెన్‌ల ఖర్చుల్ని వాళ్లే వ్యక్తిగతంగా భరించాలని చట్టం చెబుతోంది. అయితే వాళ్లెంతవరకు భరిస్తున్నారు? ఇలాంటి 167 మంది ప్రముఖులు 2 కోట్లదాకా బకాయిపడ్డారని మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ముంబాయి హైకోర్టులో వెల్లడిచేసింది. వీరిలో సినీ స్టార్స్ హృతిక్‌రోషన్ 3.4 లక్షలు, అతని తండ్రి రాకేష్‌రోషన్ 3.52 లక్షలు బాకీ పడ్డారట. ఒక్కో సినిమాకి కోట్ల పారితోషికం తీసుకునే వీళ్లు ఈ మాత్రం డబ్బు ప్రభుత్వానికి కట్టలేని పరిస్థితిలో ఉన్నారా? అదే సామాన్యుడెవరైనా ఒక్క వెయ్యి రూపాయలు బాకీ వుంటే ఇంటిని జప్తు చేసే ప్రభుత్వం ఈ ప్రముఖులను ఎందుకు ముట్టుకోవడంలేదు. ఈ దేశంలో న్యాయం అందరికీ ఒకేలా ఉండదని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఏం కావాలి?

## ఆవలింత శక్తి

విడవకుండా ఆరు సంవత్సరాల తొమ్మిదినెలలపాటు మనిషి ఆవులిస్తే అతని నోట్లోంచి వెలువడే గాలి నుంచి వచ్చే శక్తితో ఒక ఆటంబాంబును తయారు చేయవచ్చుట.

-విమలారామం

